ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :222 శుక్రవారం జూన్ 5 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# అవినీతి అక్రమాల దందాను తలపిస్తున్న....
# మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

-మధ్యవర్తులతో దందా నడిపిస్తున్న జాయింట్ సబ్ రిజిస్ట్రార్ అధికారులు?

-రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన అప్లికెంట్స్ నుండి భారీగా వసూళ్లు మామూళ్లు?

-మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కుత్బుల్లాపూర్ జాయింట్ సబ్ రిజిస్ట్రార్

-మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ సూరారం ఎక్స్ రోడ్ రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయంలో అక్రమాల పర్వం కొనసాగుతోందని భూములు -ఆస్తుల క్రయ విక్రయాలకు సంబంధించిన ప్రక్రియలో నిబంధనలకు తిలోదకాలు కానిస్తున్నారన్న విమర్శలు!

-ఆస్తుల రేట్ల ఆధారంగా వసూళ్ల పర్వం కొనసాగుతోందన్న ఆరోపణలు !

-వెల్లువెత్తుతున్నాయి ఆ జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పని జరగాలంటే ప్రైవేటు వ్యక్తులను ఆశ్రయించాల్సిన దుస్థితి ఏర్పడుతుందని -నేరుగా వెళ్తే పనులు జరగవు అని ప్రజలు బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు !

-ఆ కార్యాలయంలో ఒక్కరిద్దరు డాక్యుమెంటు రైటర్స్ ఆడిందే ఆట పాడిందే పాటగా ఆరోపణలు వస్తున్నాయి !




వారి హవా ఏ మేరకు ఉందో అర్థం చేసుకోవచ్చు :!మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సూరారం ఎక్స్ రోడ్డు రిజిస్ట్రేషన్ కార్యాలయం పై జిల్లా రిజిస్ట్రార్ పర్యవేక్షణ చేయాలి అంటూ పలువురు వాపోతున్నారు:!ఈ కార్యాలయంలో ఇంత వ్యవహారం జరుగుతున్న జిల్లా కలెక్టర్ కాని విజిలెన్స్ అధికారులు కాని అవినీతి నిరోధక శాఖ అధికారుల తనిఖీలు శూన్యం అని చెప్పాలి ?వేచి చూడండి అతి త్వరలో మీ ముందుకు మరో సంచలనాత్మక కథనంతో మీ మా మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికలో







(తెలంగాణ స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సూరారం ఎక్స్ రోడ్డు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం):మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక కథనంలో భాగంగా కొందరు డాక్యుమెంట్ రైటర్లు అధికారులకు సన్నిహితంగా ఉంటూ క్రయ విక్రయాల్లో కీలక పాత్ర పోషించి పెద్ద ఎత్తున దందాలు సాగిస్తున్నారన్న ఆరోపణలు :!ఈ క్రమంలో ఫీజు టూ ఫీజు పేరిట వసూళ్లు చేస్తున్నారని అధికారులు తమ వద్దకు వచ్చిన ప్రతి డాక్యుమెంట్ ను పరిశీలించి అది ఏ రైటర్ నుంచి వచ్చిందో నోట్ చేసుకొని సాయంత్రం వసూళ్లు చేస్తారని సమాచారం :!వారు ప్రత్యేకంగా నియమించుకున్న ఒక ప్రైవేటు వ్యక్తి సాయంత్రం డాక్యుమెంట్ రైటర్ వద్దకు వెళ్లి ఆయన పరిధిలో చేసిన డాక్యుమెంట్ల సంఖ్య ఆధారంగా వసూళ్లు :? చేస్తాడని ఆరోపణలు ఇదిలా ఉంటే కొంతమంది డాక్యుమెంటు రైటర్లు విచ్చలవిడిగా సంపాదించి ఆ జిల్లాలో ఉన్న ప్రజా ప్రతినిధులకు సన్నిహితంగా ఉంటూ అధికారులపై పెత్తనం చేసే స్థాయికి చేరుకున్నారంటే





ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

ప్రజా ప్రతినిధి NEWS టి.వి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :222 శుక్రవారం జూన్ 5 2026, పేజీలు - 4 వెల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

## ఫారో దీవుల్లో తిమింగలాల ఊచకోత

- ఒక్కరోజులో 700కుపైగా సముద్ర జీవుల వధ
- ఎర్రగా మారిన సముద్ర తీరం
- సంప్రదాయంపై ప్రపంచవ్యాప్త విమర్శలు





జూన్ 4 (మనప్రజాప్రతినిధి): ఉత్తర అట్లాంటిక్ మహాసముద్రంలోని ఫారో దీవుల్లో జరిగిన సామూహిక తిమింగలాలు, డాల్ఫిన్‌ల వధ ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఆందోళనకు దారితీసింది. స్థానికంగా శతాబ్దాలుగా కొనసాగుతున్న 'గ్రైండాడ్రాప్' సంప్రదాయంలో భాగంగా ఒక్కరోజులోనే 700కు పైగా సముద్ర జీవులను వేటాడి చంపడంతో సముద్ర తీరం రక్తంతో ఎర్రగా మారిపోయింది. మే 27న జరిగిన ఈ ఘటన ఇటీవల వెలుగులోకి రావడంతో జంతు సంరక్షణ సంస్థలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. సముద్ర పర్యావరణ పరిరక్షణ కోసం పనిచేస్తున్న అంతర్జాతీయ సంస్థలు ఈ ఘటనను అత్యంత క్రూరమైన చర్యగా అభివర్ణించాయి. వందల సంఖ్యలో తిమింగలాలు, డాల్ఫిన్‌లను ఒడ్డుకు తరలించి అక్కడే వధించినట్లు వెల్లడించాయి. సమాచారం ప్రకారం టోర్షావన్ ప్రాంతంలోని సాండెగెర్డి బే వద్ద 402 పైలట్ తిమింగలాలు, నాలుగు బాటిల్‌నోస్ డాల్ఫిన్‌లను వేటగాళ్లు చంపారు. అదేవిధంగా ఇతర ప్రాంతాల్లో మరో 300కు పైగా వైట్ సైడెడ్ డాల్ఫిన్‌లను వధించారు. వేట సమయంలో ఉపయోగించే ప్రత్యేక పరికరాలు సరిపోకపోవడంతో కత్తులు, ఇనుప కొక్కేలు వంటి సాధనాలను ఉపయోగించినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో జంతువులు తీవ్ర వేదనకు గురవుతూ ప్రాణాలు కోల్పోయినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. వధ జరుగుతున్న సమయంలో చిన్నారులు సహా అనేక మంది స్థానికులు అక్కడే ఉండి వీక్షించడం జంతు హక్కుల కార్యకర్తలను మరింత కలవర పెడుతోంది. సముద్ర జీవులపై ఇంతటి క్రూరత్వాన్ని సమర్థించలేమని పర్యావరణ సంస్థలు పేర్కొంటున్నాయి. ఫారో దీవుల ప్రజలు మాత్రం దీనిని వెయ్యేళ్లకు పైగా చరిత్ర కలిగిన సంప్రదాయంగా పేర్కొంటున్నారు. తమ సంస్కృతిలో ఇది భాగమని వాదిస్తున్నారు. అయితే ఆధునిక కాలంలో ఇలాంటి సామూహిక వధలకు స్థానం లేదని జంతు సంక్షేమ సంస్థలు స్పష్టం చేస్తున్నాయి. ఈ ఘటనకు ముందు రోజు డాల్ఫిన్‌ల వేటకు సంబంధించిన సంక్షేమ నిబంధనల్లో మార్పులు చేయడం కూడా వివాదాస్పదంగా మారింది. దీంతో జంతు ప్రేమికులు, పర్యావరణ కార్యకర్తలు ఈ సంప్రదాయాన్ని పూర్తిగా నిషేధించాలని డిమాండ్ చేస్తున్నారు. సముద్ర జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు ప్రపంచ దేశాలు మరింత కఠిన చర్యలు తీసుకోవాలని పిలుపునిస్తున్నారు. ఫారో దీవుల్లో జరిగిన ఈ సామూహిక వధ మరోసారి జంతు హక్కులు, సంప్రదాయాలు, పర్యావరణ పరిరక్షణ అంశాలపై అంతర్జాతీయ స్థాయిలో చర్చకు దారితీసింది. సముద్ర జీవుల సంరక్షణకు మరింత బలమైన చట్టాలు అవసరమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## నిమ్రా కేఫ్‌లో కేటీఆర్ సందడి



- ఇరానీ చాయ్ రుచిని ఆస్వాదించిన కేటీఆర్
- పాతబస్తీ సంస్కృతికి ప్రశంసలు
- నిమ్రా కేఫ్ యాజమాన్యానికి కృతజ్ఞతలు

హైదరాబాద్, జూన్ 4 (మనప్రజాప్రతినిధి): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం హైదరాబాద్ పాతబస్తీ ప్రాంతాన్ని సందర్శించి చార్మినార్ సమీపంలోని ప్రముఖ నిమ్రా కేఫ్ అండ్ బేకరీకి వెళ్లారు. పాతబస్తీ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన ఇరానీ చాయ్‌తో పాటు ప్రసిద్ధ ఉస్మానియా బిస్కెట్లను ఆస్వాదించారు. పాతబస్తీ పర్యటనలో భాగంగా చార్మినార్ సమీపంలోని నిమ్రా కేఫ్‌ను సందర్శించిన కేటీఆర్‌కు కేఫ్ యాజమాన్యం ఘన స్వాగతం పలికింది. అక్కడి సందర్శకులు, స్థానిక ప్రజలతో కొంతసేపు ముచ్చటించిన ఆయన పాతబస్తీ ప్రత్యేకతలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక మాధ్యమ వేదికగా స్పందించిన కేటీఆర్, హైదరాబాద్ పాతబస్తీకి వెళ్లినప్పుడు ఇరానీ చాయ్ రుచి చూడకుండా పర్యటన పూర్తి కాదని వ్యాఖ్యానించారు. చార్మినార్ పక్కనే ఉన్న నిమ్రా కేఫ్‌లో ఇరానీ చాయ్, ఉస్మానియా బిస్కెట్లను ఆస్వాదించడం ఆనందంగా అనిపించిందని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన పాతబస్తీ సంస్కృతి, ఆహార సంప్రదాయాలు ప్రపంచవ్యాప్తంగా పేరు తెచ్చుకున్నాయని కేటీఆర్ అన్నారు. నగర చరిత్ర, వారసత్వాన్ని ప్రతిబింబించే ఇలాంటి ప్రదేశాలను పరిరక్షించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. కేఫ్ సందర్శన సందర్భంగా నిమ్రా బేకరీ అధినేత, యువ పారిశ్రామికవేత్త అస్లాం బిన్ అబూద్ కేటీఆర్‌కు స్వాగతం పలికారు. తమకు ఆప్యాయంగా ఆతిథ్యం ఇచ్చిన యాజమాన్యానికి, సిబ్బందికి కేటీఆర్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కేటీఆర్ పర్యటనతో నిమ్రా కేఫ్ వద్ద సందడి నెలకొంది. పలువురు అభిమానులు, స్థానికులు ఆయనతో కలిసి ఫొటోలు దిగగా, పాతబస్తీ సంస్కృతికి గుర్తింపుగా నిలిచిన ఇరానీ చాయ్, ఉస్మానియా బిస్కెట్ల ప్రత్యేకత మరోసారి చర్చనీయాంశమైంది.

## ఎత్తిపోతల పనులను పరిశీలించిన ముఖ్యమంత్రి

- ఎంఎన్‌కేఎల్ఐఎస్ పనులపై సమీక్ష
- ప్రాజెక్టు పురోగతిపై ఆరా
- వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



నారాయణపేట, జూన్ 4 (మనప్రజాప్రతినిధి): మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం పనుల పురోగతిని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించేందుకు బెంగళూరు నుంచి నేరుగా నారాయణపేట జిల్లా మక్తల్‌కు చేరుకున్న ముఖ్యమంత్రి, ప్రాజెక్టు పనులపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. మొదటగా ప్రాజెక్టుకు సంబంధించిన ఫోటో ప్రదర్శన, ప్రణాళిక మ్యాపులను పరిశీలించిన ముఖ్యమంత్రి, పనుల ప్రస్తుత స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు ద్వారా లబ్ధి పొందనున్న ప్రాంతాలు, సాగునీటి విస్తరణ, నిర్మాణ పురోగతి తదితర అంశాలపై వివరాలు సేకరించారు. అనంతరం మక్తల్ మండలం కాట్రేవుపల్లి గ్రామ సమీపంలోని ప్యాకేజీ-1 పనుల ప్రాంతాన్ని సందర్శించారు. పంప్ హౌస్ నిర్మాణ పనులను పరిశీలిస్తూ ఇప్పటివరకు ఎంత మేరకు పనులు పూర్తయ్యాయో అధికారులను ప్రశ్నించారు. నిర్మాణ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా పనులను వేగవంతం చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కాంక్రీటు పనులను తక్షణమే ప్రారంభించి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. రైతులకు త్వరగా సాగునీరు అందించాలంటే ప్రాజెక్టు పనుల్లో వేగం పెరగాలని పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే ప్రాజెక్టులను అత్యంత ప్రాధాన్యంతో పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఎత్తిపోతల పథకం పూర్తయితే మక్తల్, నారాయణపేట, కొడంగల్ ప్రాంతాల్లో సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు వేలాది ఎకరాలకు సాగునీరు అందుతుందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ పర్యటనలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, కర్ణాటక మాజీ మంత్రి ఎన్ఎస్ బోసెరాజు, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రాజెక్టు పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ వేగంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు

## నీటి కుంటలో నలుగురు చిన్నారుల మృతి

- ఈతకు వెళ్లి విషాదాంతం
- మృతదేహాలు వెలికితీసిన అగ్నిమాపక సిబ్బంది
- శోకసంద్రంలో కుటుంబ సభ్యులు



ఒంగోలు, జూన్ 4 (మనప్రజాప్రతినిధి): ప్రకాశం జిల్లా ఒంగోలు మండలం చెరువుకొమ్ముపాలెంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. సరదాగా ఈత కొట్టేందుకు వెళ్లిన నలుగురు చిన్నారులు నీటి కుంటలో మునిగి మృతి చెందారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. స్థానికుల సమాచారం మేరకు, నలుగురు చిన్నారులు గ్రామ సమీపంలోని నీటి కుంట వద్దకు వెళ్లి ఈత కొడుతుండగా ప్రమాదవశాత్తు లోతైన ప్రాంతంలో చిక్కుకుని మునిగిపోయినట్లు తెలుస్తోంది. వారంతా 15 ఏళ్ల లోపు వయస్సు గల చిన్నారులేనని గ్రామస్థులు తెలిపారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. అనంతరం నలుగురు చిన్నారుల మృతదేహాలను నీటి కుంట నుంచి వెలికితీశారు. ఘటన విషయం తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. తమ పిల్లల మృతదేహాలను చూసిన తల్లిదండ్రులు బోరున విలపించడంతో హృదయ విదారక వాతావరణం నెలకొంది. ఈ విషాద ఘటనతో చెరువుకొమ్ముపాలెం గ్రామం మొత్తం శోకసంద్రంలో మునిగిపోయింది. చిన్నారుల అకాల మరణం పట్ల గ్రామస్థులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి ఘటనపై దర్యాప్తు చేపట్టారు. చిన్నారులు ఈత కొట్టే సమయంలో ఎలాంటి పరిస్థితులు నెలకొన్నాయనే అంశంపై ఆరా తీస్తున్నారు.

## పవన్ కళ్యాణ్ అస్వస్థత



అమరావతి, జూన్ 4 (మనప్రజాప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గురువారం అస్వస్థతకు గురైనట్లు సమాచారం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగుతున్న రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో పాల్గొన్న పవన్ కళ్యాణ్ ఆరోగ్య కారణాల వల్ల సమావేశం మధ్యలోనే బయటకు వెళ్లినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. సమావేశం జరుగుతున్న సమయంలో పవన్ కళ్యాణ్‌కు వెన్నునొప్పి తీవ్రంగా ఇబ్బంది కలిగించినట్లు సమాచారం. దీంతో కొంతసేపు సమావేశంలో కొనసాగిన ఆయన అనంతరం కేబినెట్ సమావేశం నుంచి నిష్క్రమించినట్లు తెలుస్తోంది. పార్టీ నాయకుల వివరాల ప్రకారం, ఆరోగ్య అసౌకర్యం కారణంగానే ఆయన సమావేశాన్ని మధ్యలో విడిచి వెళ్లారని పేర్కొన్నారు. అనంతరం అమరావతి నుంచి మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయానికి వెళ్లినట్లు సమాచారం. పవన్ కళ్యాణ్ ఆరోగ్య పరిస్థితిపై పార్టీ నేతలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. వెన్నునొప్పి కారణంగా విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. కేబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చ జరుగుతున్న సమయంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకుని తిరిగి సాధారణ కార్యక్రమాల్లో పాల్గొంటారని పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. అధికారిక వైద్య బులెటిన్ విడుదల కాలేదు. అయితే ఆయన ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగానే ఉన్నట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

# గ్రామ పంచాయతీల అభివృద్ధికి నిధులు ఇవ్వండి

## మంత్రికి వినతి పత్రం అందజేత



మనప్రజాప్రతినిధి కొండపాక :మండలంలోని పంచాయతీలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు ఇచ్చి ఆదుకోవాలని కొండపాక మండలం గ్రామ పంచాయితీ సర్పంచులు, డిసిసి అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి, మండల అధ్యక్షులు లింగారావు ఆధ్వర్యంలో మంత్రి సీతక్క కు కలిసి వినతి పత్రం అందించారు. గ్రామాల్లో సిసి రోడ్లు, సోలార్ లైట్లు ఇతర మౌలిక సదుపాయాలను కల్పించేందుకు నిధులు మంజూరు చేసే విధంగా కృషి చేయాలని కోరారు. అనంతరం ఈ అంశాలపై మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించినట్లు సర్పంచులు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు మానస, పావని, కొయ్యడ వెంకటేశం గౌడ్, కొలుపుల గంగాధర్, ఫాక్స్ డైరెక్టర్ సురేందర్రావు, శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో పెరుగన్నం మజ్జిగపంపిణీ



నేరేడుచర్ల (మన ప్రజాప్రతినిధి దినపత్రిక) వాసవి క్లబ్ వనిత క్లబ్ చలివేంద్రం వద్ద పెరుగన్నం దాతగ పోలిశెట్టి శ్రీనివాస్ ధర్మపత్ని సంధ్య సన్ ఆఫ్ లక్ష్మీపతి శ్రీనివాసుపుట్టినరోజు సందర్భంగా మరియు భువనగిరి అంజయ్య మజ్జిగదాతగా ఉన్నారు.ఇట్టి కార్యక్రమానికి వాసవి క్లబ్ మాజీ డిస్టిక్ చైర్మన్ కంది బండ శ్రీనివాసరావు వాసవి క్లబ్ సభ్యులు అనిల్ గుప్తా గుంటూరు శ్రీనివాస్ అనంతుల సత్యనారాయణ కట్టమూడి మధు తదితరులు పాల్గొన్నారు

# ఆశల మధ్య ఆవేదన.....

**-ఆదాయానికి మించిన వ్యయం**

**-కలలపై ఖర్చుల ప్రభావం**

**-నిలదొక్కుకునే పోరాటం**



జూన్ 4 (మనప్రజాప్రతినిధి): దేశ ఆర్థిక వ్యవస్థకు అసలైన బలంగా నిలిచే మధ్యతరగతి నేడు అనేక సవాళ్ల నడుమ జీవిస్తోంది. ఒకవైపు ఉద్యోగ భద్రతపై అనిశ్చితి, మరోవైపు నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల ఈ వర్గాన్ని తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నాయి. జీతాలు పెరిగినా వాటికంటే వేగంగా ఖర్చులు పెరుగుతుండటంతో కుటుంబాల ఆర్థిక ప్రణాళికలు తారుమారవుతున్నాయి. నెల ప్రారంభంలో రూపొందించిన బడ్జెట్ నెలాఖరుకు సరిపోని పరిస్థితులు కనిపిస్తున్నాయి. జీవితాన్ని మెరుగుపరుచుకోవాలనే ఆశలు ఉన్నప్పటికీ ఆర్థిక వాస్తవాలు వాటికి అడ్డుకట్ట వేస్తున్నాయి. మధ్యతరగతి కుటుంబాలకు పిల్లల విద్య అత్యంత ప్రాధాన్యమైన అంశం. మంచి పాఠశాలలు, నాణ్యమైన విద్య, పోటీ పరీక్షల శిక్షణ కోసం భారీ మొత్తాలు వెచ్చించాల్సి వస్తోంది. పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు తమ వ్యక్తిగత అవసరాలను కూడా పక్కన పెడుతున్నారు. విద్యతో పాటు వైద్య ఖర్చులు కూడా గణనీయంగా పెరిగాయి. ఒకసారి అనారోగ్యం బారిన పడితే కుటుంబ ఆర్థిక పరిస్థితి ఒక్కసారిగా కుదేలయ్యే ప్రమాదం ఉంది. దీంతో పొదుపు చేయాలా, అవసరాలు తీర్చాలా అనే సందిగ్ధ పరిస్థితి అనేక కుటుంబాల్లో కనిపిస్తోంది.సొంత ఇల్లు ప్రతి మధ్యతరగతి కుటుంబం కల. అయితే భూముల ధరలు, గృహ నిర్మాణ వ్యయాలు, రుణాల వడ్డీ భారాలు ఆ కలను మరింత దూరం చేస్తున్నాయి. సంవత్సరాల తరబడి రుణ వాయిదాలు చెల్లిస్తూ జీవితాన్ని గడపాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఉద్యోగం ఉన్నంత వరకు అన్నీ సవ్యంగా సాగుతున్నట్లు కనిపించినా ఏ చిన్న ఆర్థిక ఎదురుదెబ్బ వచ్చినా కుటుంబ వ్యవస్థ మొత్తం ఒత్తిడిలో పడుతోంది. అందుకే మధ్యతరగతి జీవితం నేడు నిరంతర ఆర్థిక సమతుల్య పోరాటంగా మారింది.సాంకేతిక యుగం అవకాశాలను పెంచినప్పటికీ ఖర్చులను కూడా పెంచింది. మొబైల్ ఫోన్లు, అంతర్జాల సేవలు, డిజిటల్ పరికరాలు ఇప్పుడు విలాస వస్తువులు కాదు, అవసరాలుగా మారాయి. పిల్లల విద్య నుంచి ఉద్యోగాల వరకు ప్రతిదీ సాంకేతికతతో ముడిపడి ఉండటంతో అదనపు వ్యయం తప్పడం లేదు. అదే సమయంలో సామాజికంగా మంచి జీవితం గడపాలనే ఒత్తిడి కూడా పెరుగుతోంది. ఇతరులతో పోల్చుకోవడం వల్ల అనవసర ఖర్చులు పెరిగి కుటుంబాలపై మరింత భారం పడుతోంది. అయినప్పటికీ మధ్యతరగతి ఆశలను వదులుకోవడం లేదు. కష్టపడి పనిచేస్తూ కుటుంబ భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమిస్తోంది. దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఈ వర్గం బలంగా ఉంటేనే ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. అందుబాటులో విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు, ధరల నియంత్రణ వంటి అంశాలపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. మధ్యతరగతి ఎదుర్కొంటున్న సమస్యలు కేవలం ఒక వర్గానికి సంబంధించినవి కావు, దేశ సామాజిక, ఆర్థిక భవిష్యత్తును ప్రభావితం చేసే అంశాలని గుర్తించాల్సిన సమయం ఆసన్నమైంది.

# రాష్ట్ర అభివృద్ధికి కేబినెట్ కీలక నిర్ణయాలు




**-ఆదాయానికి మించిన వ్యయం**

**-కలలపై ఖర్చుల ప్రభావం**

**-నిలదొక్కుకునే పోరాటం**

జూన్ 4 (మనప్రజాప్రతినిధి): దేశ ఆర్థిక వ్యవస్థకు అసలైన బలంగా నిలిచే మధ్యతరగతి నేడు అనేక సవాళ్ల నడుమ జీవిస్తోంది. ఒకవైపు ఉద్యోగ భద్రతపై అనిశ్చితి, మరోవైపు నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల ఈ వర్గాన్ని తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నాయి. జీతాలు పెరిగినా వాటికంటే వేగంగా ఖర్చులు పెరుగుతుండటంతో కుటుంబాల ఆర్థిక ప్రణాళికలు తారుమారవుతున్నాయి. నెల ప్రారంభంలో రూపొందించిన బడ్జెట్ నెలాఖరుకు సరిపోని పరిస్థితులు కనిపిస్తున్నాయి. జీవితాన్ని మెరుగుపరుచుకోవాలనే ఆశలు ఉన్నప్పటికీ ఆర్థిక వాస్తవాలు వాటికి అడ్డుకట్ట వేస్తున్నాయి. మధ్యతరగతి కుటుంబాలకు పిల్లల విద్య అత్యంత ప్రాధాన్యమైన అంశం. మంచి పాఠశాలలు, నాణ్యమైన విద్య, పోటీ పరీక్షల శిక్షణ కోసం భారీ మొత్తాలు వెచ్చించాల్సి వస్తోంది. పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు తమ వ్యక్తిగత అవసరాలను కూడా పక్కన పెడుతున్నారు. విద్యతో పాటు వైద్య ఖర్చులు కూడా గణనీయంగా పెరిగాయి. ఒకసారి అనారోగ్యం బారిన పడితే కుటుంబ ఆర్థిక పరిస్థితి ఒక్కసారిగా కుదేలయ్యే ప్రమాదం ఉంది. దీంతో పొదుపు చేయాలా, అవసరాలు తీర్చాలా అనే సందిగ్ధ పరిస్థితి అనేక కుటుంబాల్లో కనిపిస్తోంది.సొంత ఇల్లు ప్రతి మధ్యతరగతి కుటుంబం కల. అయితే భూముల ధరలు, గృహ నిర్మాణ వ్యయాలు, రుణాల వడ్డీ భారాలు ఆ కలను మరింత దూరం చేస్తున్నాయి. సంవత్సరాల తరబడి రుణ వాయిదాలు చెల్లిస్తూ జీవితాన్ని గడపాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఉద్యోగం ఉన్నంత వరకు అన్నీ సవ్యంగా సాగుతున్నట్లు కనిపించినా ఏ చిన్న ఆర్థిక ఎదురుదెబ్బ వచ్చినా కుటుంబ వ్యవస్థ మొత్తం ఒత్తిడిలో పడుతోంది. అందుకే మధ్యతరగతి జీవితం నేడు నిరంతర ఆర్థిక సమతుల్య పోరాటంగా మారింది.సాంకేతిక యుగం అవకాశాలను పెంచినప్పటికీ ఖర్చులను కూడా పెంచింది. మొబైల్ ఫోన్లు, అంతర్జాల సేవలు, డిజిటల్ పరికరాలు ఇప్పుడు విలాస వస్తువులు కాదు, అవసరాలుగా మారాయి. పిల్లల విద్య నుంచి ఉద్యోగాల వరకు ప్రతిదీ సాంకేతికతతో ముడిపడి ఉండటంతో అదనపు వ్యయం తప్పడం లేదు. అదే సమయంలో సామాజికంగా మంచి జీవితం గడపాలనే ఒత్తిడి కూడా పెరుగుతోంది. ఇతరులతో పోల్చుకోవడం వల్ల అనవసర ఖర్చులు పెరిగి కుటుంబాలపై మరింత భారం పడుతోంది. అయినప్పటికీ మధ్యతరగతి ఆశలను వదులుకోవడం లేదు. కష్టపడి పనిచేస్తూ కుటుంబ భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమిస్తోంది. దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఈ వర్గం బలంగా ఉంటేనే ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. అందుబాటులో విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు, ధరల నియంత్రణ వంటి అంశాలపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. మధ్యతరగతి ఎదుర్కొంటున్న సమస్యలు కేవలం ఒక వర్గానికి సంబంధించినవి కావు, దేశ సామాజిక, ఆర్థిక భవిష్యత్తును ప్రభావితం చేసే అంశాలని గుర్తించాల్సిన సమయం ఆసన్నమైంది.

# దేశంలో ఉత్తమ ప్రాజెక్టు అధికారి




న్యూఢిల్లీ, జూన్ 4 (మనప్రజాప్రతినిధి): భద్రాచలం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ దేశవ్యాప్తంగా ఉత్తమ ప్రాజెక్టు అధికారిగా గుర్తింపు పొందారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన జాతీయ ప్రాజెక్టు అధికారుల సదస్సులో ఆయనకు ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం ప్రదానం చేశారు. గిరిజన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల సమర్థ అమలుకు గాను ఈ అవార్డు లభించింది.నీతిఆయోగ్ ఉపాధ్యక్షుడు అశోక్ కుమార్, గిరిజన వ్యవహారాల శాఖ కార్యదర్శి రంజనా చోప్రా చేతుల మీదుగా రాహుల్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రోత్సాహకంగా ఐదు లక్షల రూపాయల నగదు బహుమతిని ప్రాజెక్టు అధికారి రాహుల్, సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్ రాజ్‌కు అందజేశారు. భద్రాచలం ప్రాంతంలో గిరిజన మ్యూజియం ఏర్పాటు, భద్రగిరి మార్ట్ అభివృద్ధి, ఉద్దీపకం కార్యక్రమాలు, వృత్తి మార్గదర్శక కేంద్రాలు, గిరిజన చరిత్ర పరిరక్షణ, క్రీడల ప్రోత్సాహం వంటి వినూత్న కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసినందుకు ఈ గుర్తింపు లభించింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలను గిరిజనులకు సమర్థవంతంగా చేరవేయడంలో చూపిన కృషిని కేంద్ర ప్రభుత్వం ప్రశంసించింది. గిరిజన ప్రాంతాల్లో విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల కల్పనలో చేపట్టిన కార్యక్రమాలు విశేష ఫలితాలను సాధించాయని అధికారులు పేర్కొన్నారు. గిరిజన యువతకు కెరీర్ మార్గదర్శకత్వం అందించడం, వారి సామర్థ్యాలను వెలికితీయడంలో ప్రత్యేక చొరవ చూపినట్లు గుర్తించారు.ఇప్పటికే ఉత్తమ ఎన్నికల నిర్వహణ విధానాల పురస్కారం, ఉత్తమ గ్రామీణ పర్యాటక పురస్కారం, ఆదివాసీ వికాస రత్న బిరుదు వంటి అనేక గౌరవాలు అందుకున్న రాహుల్‌కు ఇది మరో విశిష్ట గుర్తింపుగా నిలిచింది. రాష్ట్ర స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు వరుసగా పురస్కారాలు అందుకోవడం ఆయన సేవలకు నిదర్శనంగా భావిస్తున్నారు. ఈ జాతీయ అవార్డు భద్రాచలం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థకు, తెలంగాణ గిరిజన సంక్షేమ కార్యక్రమాలకు ప్రత్యేక గౌరవాన్ని తీసుకువచ్చిందని అధికారులు పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి మరింత అంకితభావంతో పనిచేస్తామని రాహుల్ ఈ సందర్భంగా తెలిపారు.

# మాజీ మంత్రి హరీశ్ రావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే పల్లా



మన ప్రజాప్రతినిధి దినపత్రిక,జనగామ నియోజక వర్గం:జనగామ నియోజకవర్గం.మాజీ మంత్రి,సీనియర్ బీఆర్ఎస్ నాయకులు తన్నీరు హరీష్ రావు,జన్మదినోత్సవం సందర్భంగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు.తన్నీరు హరీశ్ రావు,జన్మదిన సందర్భంగా హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,హరీశ్ రావు ని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా హరీశ్ రావు,ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో నిండి ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆకాంక్షించారు.అలాగే తెలంగాణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం హరీశ్ రావు అందిస్తున్న సేవలు మరింత కొనసాగాలని అభినందనలు తెలిపారు

# చేర్యాల పట్టణ కేంద్రంలో పట్టణ ప్రగతి,పట్టణ ప్రణాళికలో భాగంగా శానిటేషన్ కార్యక్రమం



మన ప్రజాప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం.చేర్యాల మున్సిపాలిటీ పరిధిలో ఒకటో వార్డు,రెండో వార్డు,ఐదో వార్డులో పట్టణ ప్రగతి– పట్టణ ప్రణాళిక లో భాగంగా 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శానిటేషన్ కార్యక్రమాలు చేయిస్తున్నామని కమిషనర్ నాగేందర్ అన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డులలో వార్డు కౌన్సిలర్లు ప్రజలు,నాయకులు పాల్గొంటున్నారని రోజుకు మూడు వార్డులలో శానిటేషన్ కార్యక్రమాలు చేయిస్తున్నామని,రాబోవు వర్షాకాలాని దృష్టిలో పెట్టుకొని,మోరీలు,రోడ్లు ట్యాంకులు,కడిగించడం ఇతర పాశుద్ధ్య కార్యక్రమాలను చేయుచున్నామని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో కమిషనర్ నాగేందర్,మేనేజర్ ప్రభాకర్,సీనియర్ అసిస్టెంట్ కృష్ణ,మహేజియా సుల్తానా,మునిసిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# మర్మాముల గ్రామంలో బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ సత్యనారాయణ గౌడ్



మనప్రజాప్రతినిధి దినపత్రిక,మద్దూరు, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం. మద్దూరు మండలం,మర్మాముల గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా గ్రామ సర్పంచ్,సుందరగిరి సత్యనారాయణ గౌడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక ప్రభుత్వ ఉపాధ్యాయులతో కలిసి గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న ప్రదేశంలో గ్రామస్తులతో కలిసి బడిబాట ప్రచారాన్ని సర్పంచ్ నిర్వహించారు.ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయని తెలియజేశారు.ప్రభుత్వ పాఠశాలలో, అనుభవజ్ఞులైనప్రభుత్వం చేత అర్హత పొందిన ఉపాధ్యాయులు మాత్రమే బోధిస్తారని సర్పంచ్ గుర్తు చేశారు.అత్యున్నత వసతులు,డిజిటల్ బోధన ప్రభుత్వ పాఠశాలలో కూడా అందుబాటులోకి వచ్చాయి అని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్లు,పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం వంటి రకరకాల ప్రోత్సకాలను ఉచితంగా అందిస్తుందని సర్పంచ్,తెలియజేశారు. గ్రామస్తులందరూ ఈ సువర్ణ అవకాశాన్ని ఉపయోగించుకొని తమ పిల్లలను స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలవాలని సర్పంచ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ ఉపాధ్యాయులు భాస్కర్,వనజ,ఫీల్డ్ అసిస్టెంట్ స్వామి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సహస్ర బ్రాహ్మణ సువాసిన్యర్చన కార్యక్రమనికి హాజరైన జిల్లా కలెక్టర్



మన ప్రజా ప్రతినిధికొండపాక:మండలంలోని మర్పడగ గ్రామంలోని శ్రీ విజయ దుర్గ సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రం నందు నిర్వహించిన సహస్ర బ్రాహ్మణ సువాసిన్యర్చన (రజతోత్సవం) కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి పాల్గొన్నారు. శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి , శ్రీశ్రీశ్రీ వెదురుపాక గాడ్ , చెప్యాల హరినాథ శర్మ వారి ఆధ్వర్యంలో వేద పండితులు, గానా బజానాలతో, దైవత్వం ఉట్టిపడేలా కార్యక్రమం అంగరంగ వైభవంగా ఒక పండుగ వాతావరణం లో నిర్వహించారు. దాదాపు జిల్లా నుండి 1200 మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారు ఆశీర్వచనాలు స్వీకరించారు.ఈ కార్యక్రమాన్ని కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతి శంకరాచార్య స్వామిగల్ చరవాణి ద్వారా వీక్షించి ఇంతటి మహోన్నత కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన ప్రతి ఒక్కరికి దివ్యాశీస్సులు తెలియజేశారు.

# బదిలీపై వెళ్తున్న పంచాయతీ కార్యదర్శి కి ఘన సన్మానం



మన ప్రజాప్రతినిధి కొండపాక:మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి మల్లారెడ్డి బదిలీపై వెళ్తున్న సందర్భంగా కార్యదర్శి నీ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామ సర్పంచ్ కొయ్యడ వెంకటేశం గౌడ్ తోపాటు పాలకవర్గం సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది శాలువ తో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామానికి 7 సంవత్సరాలు మా గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ఏనలేని సేవలు అందించిన కార్యదర్శి కి గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

# కమ్యూనిస్టులపై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి



నేరేడుచర్ల (మన ప్రజాప్రతినిధి దినపత్రిక):కమ్యూనిజం చనిపోయిందన్న పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు ఆయన రాజకీయ అపరిపక్వతకు నిదర్శనమని ఆయనది మిడిమిడి జ్ఞానం అని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధనుంజయ నాయుడు వ్యాఖ్యానించారు గురువారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో సిపిఐ ప్రజాసంఘాల బాధ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ప్రజా సమస్యల పట్ల పాలకులను నిలదీసి నిగ్గదీసి ప్రజల హక్కులను కాపాడే కమ్యూనిస్టులను విమర్శించడం అంటే ప్రజలను అవమానించినట్టేనని గంటల పని విధానం, కనీస వేతనం, కార్మికుల చట్టాల కోసం పోరాడింది కమ్యూనిస్టులేనని, భూసంస్కరణలు భూ హక్కుల కోసం రైతాంగ పోరాటానికి నాయకత్వం వహించిందిని విద్యాహక్కు ఫీజులు తగ్గింపు ఉద్యోగాల కోసం పోరాడింది కమ్యూనిస్టులేనని, ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం ప్రభుత్వ బాధ్యత కోరింది కమ్యూనిస్టులేనని అలాంటి కమ్యూనిస్టు భావజాలాన్ని చనిపోయినది అది వ్యాఖ్యానించడం తగదని అన్నారు ఆంధ్రప్రదేశ్ కు ఉపముఖ్యమంత్రి గానూ, ఆ పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడు గానూ సాగుతున్న వ్యక్తి ఎంతో హుందాగా వ్యవహరించాలని, ఆంధ్ర తెలంగాణ ప్రజలు కలిసి మెలిసి ఉంటున్నరని దీనివల్ల రాజకీయాలు కలుషితం అవుతున్నాయని కమ్యూనిజం చచ్చిపోయినట్టు పవర్ చేసిన వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండిస్తూ రావాలి ప్రపంచంలో అతిపెద్ద దేశమైన చైనా లో కమ్యూనిస్టు పార్టీ అధికారంలో ఉన్నదని ప్రపంచంలో 150 దేశాల్లో కమ్యూనిస్టు పార్టీ ప్రజల పక్షాల పోరాటం చేస్తుందని ప్రపంచంలో మానవ మనుగడ ఉన్న ప్రతి దేశంలో ప్రతి గ్రామములో కమ్యూనిస్టు జండా ఎగురుతూనే ఉంటుందని మనిషి ఉన్నత కాలం, ఆకలి ఉన్నంతకాలం, పోరాట ఉన్నంతకాలం కమ్యూనిజం బ్రతికే ఉంటుందని ధనుంజయ నాయుడు వ్యాఖ్యానించారు ఆయన వెంట వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్,శ్రీనివాసులు ఉన్నారు

# నరకప్రాయంగా మారిన ఎన్జీవోస్ కాలనీ



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట జూన్ 04: చేగుంట మండల కేంద్రంలోని ఎన్జీవోస్ కాలనీ పరిస్థితి దయనీయంగా మారింది. వర్షాకాలం ప్రారంభంలోనే ఇక్కడి వీధులు మురుగు కూపాన్ని తలపిస్తున్నాయి. కొద్దిపాటి వర్షానికే డ్రైనేజీలు పూర్తిగా నిండిపోయి, మోరీల్లోని మురికినీరు, బురద మొత్తం రోడ్డుపైకి చేరడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై నిలిచిన మురుగునీరు, పేరుకుపోయిన చెత్తాచెదారం వల్ల స్థానికులు, వాహనదారులు కనీసం నడవలేని పరిస్థితి నెలకొంది. నిత్యం ఈ బురద నీటిలోనే ప్రయాణించాల్సి వస్తోందని, మురుగునీరు నిల్వ ఉండటంతో దోమలు వ్యాపించి రోగాల బారిన పడుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# రెవెన్యూ సదస్సు దరఖాస్తుల పరిష్కారంలో ప్రత్యేక దృష్టి పెట్టాలి



మనప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా: ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ప్రతి దరఖాస్తు జవాబుదారీతనంతో పరిష్కారానికి చర్యలు అటవీ -రెవెన్యూ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళికలు సత్తుపల్లి రెవెన్యూ సదస్సులో స్వీకరించిన దరఖాస్తు అంశాలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ సత్తుపల్లి,ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్హత గల దరఖాస్తును నిబంధనల ప్రకారం వేగంగా, పారదర్శకంగా పరిష్కరించేందుకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ స్పష్టం చేశారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నిర్వహించిన రెవెన్యూ సదస్సులో స్వీకరించిన దరఖాస్తులకు సంబంధించిన సమస్యలపై గురువారం సత్తుపల్లి తహసీల్దారు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూలి ప్రతి దరఖాస్తును అర్హత ఆధారంగా సూక్ష్మంగా పరిశీలించి, నిబంధనల పరంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తుల పరిష్కారంలో ఎటువంటి జాప్యం లేకుండా జవాబుదారీతనంతో వ్యవహరించా లని సూచించారు. భూములకు సంబంధించిన అనేక సమస్యలు రీ-సర్వే ప్రక్రియ ద్వారా శాశ్వత పరిష్కారం పొందే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.అటవీరెవెన్యూ భూ సరిహద్దు వివాదాలను జాయింట్ సర్వే ద్వారా క్షేత్రస్థాయిలో పరిశీలించి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని తెలిపారు.పరిష్కారానికి అర్హత ఉన్న ప్రతి దరఖాస్తును తక్షణమే క్లియర్ చేయాలని, పరిష్కారం సాధ్యం కాని ప్రతి దరఖాస్తుకు స్పష్టమైన కారణాన్ని అర్జీదారునికి తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రజల సమస్యల పరిష్కారంలో సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని ఆయన సూచించారు. సాదా బైనామా, భూభారతి తదితర భూ సంబంధిత అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, కేసు ఆధారిత పరిష్కార విధానాన్ని అమలు చేయాలని అధికారులకు సూచనలు చేశారు.అంతేకాకుండా, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్వయంగా ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తుల విషయంలో మరింత అప్రమత్తంగా వ్యవహరించి, శాఖల వారీగా సమన్వయంతో యుద్ధప్రాతిపదికన వారిస్థాయిలో సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అవసరమైతే క్షేత్రస్థాయి పరిశీలనలు మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు.అంతకుముందు వేంసూరు మండలం లోని అమ్మపాలెం గ్రామంలో జరుగుతున్న భూ సర్వే పనులను జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ పంట పొలాల్లో క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించారు. రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. భూ సర్వే ద్వారా ప్రభుత్వ నిబంధనల ప్రకారం భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్వే & ల్యాండ్ రికార్డ్స్ అధికారి రాజేందర్, సత్తుపల్లి తహసీల్దారు లక్ష్మీ, వేంసూరు తహసీల్దారు మాణిక్యరావు, సర్వేయర్లు నాగరాజు, మురళీ, నాగు, అటవీ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ విమర్శలు

న్యూఢిల్లీ, జూన్ 4 (మనప్రజాప్రతినిధి): దేశంలో త్వరలోనే ఆర్థిక సంక్షోభం తలెత్తే అవకాశం ఉందని, పరిస్థితులు మరింత దిగజారితే అత్యవసర పరిస్థితుల తరహా పరిణామాలు చోటుచేసుకోవచ్చని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ వ్యాఖ్యలను భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తూ, ప్రజల్లో భయాందోళనలు సృష్టించే ప్రయత్నమని ఆరోపించింది. కాంగ్రెస్ గిరిజన విభాగం నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడిన రాహుల్ గాంధీ దేశంలో ధరలు పెరుగుతున్నాయని, సామాన్య ప్రజలపై ఆర్థిక భారం అధికమవుతోందని అన్నారు. గతంలో దేశాన్ని ఆర్థిక ఒత్తిళ్ల నుంచి కాపాడిన పలు వ్యవస్థలు బలహీనపడ్డాయని ఆరోపించారు. ప్రజల అసంతృప్తిని అణచివేసేందుకు ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని కూడా వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన బీజేపీ నాయకులు రాహుల్ గాంధీ వ్యాఖ్యలను నిరాధార ఆరోపణలుగా కొట్టిపారేశారు. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచ సవాళ్లను సమర్థంగా ఎదుర్కొంటోందని, భారత ఆర్థిక పరిస్థితి పటిష్టంగా ఉందని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి సూచీలు, పెరుగుతున్న పెట్టుబడులు, పారిశ్రామిక వృద్ధి, విదేశీ మారక నిల్వలు ఆర్థిక బలానికి నిదర్శనమని వివరించారు.బీజేపీ ఐటీ విభాగం జాతీయ ఇన్‌ఛార్జి అమిత్ మాలవీయ సామాజిక మాధ్యమాల వేదికగా స్పందిస్తూ, రాహుల్ వ్యాఖ్యలు ప్రజల్లో భయాన్ని పెంచే ప్రయత్నమని విమర్శించారు. గత పదేళ్లలో దేశ ఆర్థిక రక్షణ వ్యవస్థలు మరింత బలపడ్డాయని, ద్రవ్యోల్బణం నియంత్రణ, పెరుగుతున్న విద్యుత్ వినియోగం, వాహన విక్రయాలు, విదేశీ మారక

# నూతన తహసిల్దార్ బాలలక్ష్మిని సత్కరించిన మండల రిపోర్టర్స్



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లాచేగుంట, జూన్ 04:చేగుంట మండల నూతన తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన బాలలక్ష్మిని చేగుంట మండల రిపోర్టర్లు (పాత్రికేయులు) గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఆమెను కలిసి . శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చేగుంట మండలంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శకమైన సేవలు అందిస్తానని స్పష్టం చేశారు. మండల ప్రగతిలో మీడియా పాత్ర కూడా కీలకమని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో జర్నలిస్టులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో చేగుంట మండల రిపోర్టర్లు అన్నం మహేష్, సూర్య ప్రకాష్, మొహమ్మద్ ముజామిల్, సతీష్, నాగార్జున, శ్రావణ్ కుమార్, చిక్కుడు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా: ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఎస్ఐఆర్ పై కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి అర్హుడైన వ్యక్తికి ఓటు హక్కు కల్పించే లక్ష్యంతో అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు.ఎస్ఐఆర్ కార్యక్రమంపై కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధులు విలాస్ దుబే, అమృత గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ శిక్షణ కార్యక్రమంలో ఖమ్మం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధులు ఎన్యుమరేషన్ ఫారాల ముద్రణ, పంపిణీ, ఓటర్ల నుంచి స్వీకరించిన ఎన్యుమరేషన్ ఫారాలను డిజిటలైజేషన్ చేయడం, డేటా నమోదు, ధృవీకరణ ప్రక్రియలు,తదితర అంశాలపై అధికారులకు శిక్షణ అందించారు.శిక్షణ అనంతరం లిజిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులతో మాట్లాడుతూలిజిల్లాలో మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయిన వాటిని, సూపర్వైజర్లు మ్యాపింగ్‌ను మరోసారి క్షుణ్ణంగా ధృవీకరించాలని సూచించారు. 2002 ఎస్ఐఆర్ ఓటర్లు, వారి కుటుంబ సభ్యుల వివరాలను తప్పనిసరిగా మ్యాప్ చేసి క్రాస్ వెరిఫికేషన్ నిర్వహించాలని తెలిపారు.ప్రతి అర్హుడైన వ్యక్తికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలని, రాజకీయ పార్టీలకు అనుబంధం లేని వాలంటీర్లను గుర్తించి వారికి తగిన శిక్షణ అందించాలని ఆదేశించారు.మ్యాపింగ్ పూర్తైన అనంతరం మిగిలిన ఓటర్లందరి నుంచి ఎన్యుమరేషన్ ఫారాలను సేకరించాలని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాల్లో నమోదయ్యే ఎపిక్ (జూ×జ) నంబర్‌తో పాటు ఇతర వివరాలన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించి ధృవీకరించాలని సూచించారు.మాస్టర్ ట్రైనర్ల ద్వారా బీఎల్‌వోలకు పూర్తి స్థాయి శిక్షణ అందేలా సూపర్వైజర్లు పర్యవేక్షించాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో అవసరమైన ఫారాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డీఆర్ఓ, ఆర్డీఓ శ్రీనివాస్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, డిటి అన్సారీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కుడకుడ రోడ్డ్ లో వార్డు సభ హాజరైన జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్



మనప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:చివ్వెంల మండలంప్రజలు, సమాజం అభివృద్ధికి ప్రభుత్వాలు విశేష కృషి చేస్తున్నాయి.స్థానిక సమస్యలపై, అసాంఘిక చర్యలపై సంచారం ఇవ్వడంలో ప్రతి పౌరుడు యూనిఫాం లేని పోలీస్.ప్రజల సమస్యలు తెలుసుకుని త్వరితగతిన పరిష్కారం చూపడానికి గ్రామ, వార్డు సభలు.ప్రజల ధన, ప్రాణ రక్షణలో పోలీసుశాఖ నిరంతరం పని చేస్తుంది.బాధితుల వద్దకు వచ్చి కేసులు నమోదు చేస్తున్నాము-సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా గురువారం రోజు సూర్యాపేట మున్సిపాలిటీ పరిధి 1వ వార్డు కుడకుడ గ్రామం నందు నిర్వహించిన గ్రామసభ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ హాజరై మాట్లాడారు. ప్రజలు, సమాజం అభివృద్ధికి ప్రభుత్వాలు విశేష కృషి చేస్తున్నాయి, అనేక సంక్షేమ పథకాలతో అభివృద్ధికి పాటుపడుతుంది అన్నారు, గ్రామం సమాజం అభివృద్ధి చెందాలంటే ప్రజల భాగస్వామ్యం ముఖ్యమని అన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకు త్వరితగతిన వాటికి పరిష్కారం చూపడం కోసం ఈ గ్రామ, వార్డు సభలు ముఖ్య ఉద్దేశ్యం, అధికారులు ప్రజల వద్దకు వచ్చి ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో అధికారులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నారు అని తెలిపినారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలకు భద్రత కల్పించడంలో పోలీస్ శాఖ అనుక్షణం కృషి చేస్తుందని శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యంతో ముందుకు వెళుతున్నామని ఆధునిక పోలీసులు నిర్వహిస్తున్నామని తెలిపారు. పౌరులు సత్ప్రవర్తనతో చట్ట పరిధిలో నడుచుకోవాలని సూచించారు. స్థానిక సమస్యలపై, అసాంఘిక కార్యకలాపాలపై, ఆకతాయిల పై సమాచారం ఇవ్వడం లో ప్రతి పౌరుడు యూనిఫామ్ లేని ఒక పోలీస్ అన్నారు. తగాదాలు గొడవలు పెట్టుకుంటే కేసుల పాలవుతారని ఇబ్బందులు ఎదుర్కొంటారని హెచ్చరించారు.. సమస్యలు ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలని అధికారులకు ఫిర్యాదు చేసుకోవాలని సూచించారు. మహిళల భద్రత లో పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత పనిచేస్తుందని అన్నారు, ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాల గురవ్వకుండా సురక్షితంగా గమ్యం చేరాలని అన్నారు. మన సమాజంలో యువతను గంజాయి లాంటి మాదకద్రవ్యం పట్టిపీడిస్తుందని దీనిని క్షేత్రస్థాయిలో నిర్మూలించాల్సిన బాధ్యత అందరికీ ఉన్నదని, గంజాయి కి సంబంధించిన సమాచారాన్ని పోలీసువారికి ఇవ్వాలని సూచించారు. ఫోన్లకు సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలు బ్లూ లింకులు అనుసరించి బహుమతులు ఉన్నాయంటే అత్యాశ పోయి వ్యక్తిగత వివరాలు అపరిచితులకు ఇచ్చి ఆర్థికంగా నష్టపోవద్దని సైబర్ మోసాలకు గురికావద్దు అని తెలిపారు. దాడులు, దొంగతనాలు, మహిళా వేదింపులు, రోడ్డు ప్రమాదాలు లాంటి సమస్యలపై, పోలీసు స్టేషన్ కు రాలేని పరిస్థితుల్లో ప్రజలు డయల్ 100, 112 కు సమాచారం ఇచ్చిన వెంటనే ఫిర్యాదుదారుల వద్దకే వచ్చి ఇంటి నుండే కేసులు నమోదు చేసి కేసు పత్రాలను ఫిర్యాదుదారులకు బాధితులకు అందిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్, మునిస్పల్ కమిషనర్, స్థానిక కౌన్సిలర్, హెల్త్ సెంటర్ వైద్యులు, గ్రామ ప్రజా ప్రతినిధులు, గ్రామ అధికారులు, స్థానిక ఎస్సై గ్రామ పౌరులు ఉన్నారు.